


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

మంగళవారం | 3 జూన్ 2025


# క్షయ వ్యాధి రహిత జిల్లాగా రూపొందించడమే లక్ష్యం

## -జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

## -ప్రచార పోస్టులను ఆవిష్కరించిన కలెక్టర్

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాను క్షయ వ్యాధి రహితంగా రూపొందించడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టి.బి.ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ క్షయ వ్యాధి పట్ల శ్రద్ధ వహించాలన్నారు. టి.బి.రహిత భారత్ కు సహకరించాలని పిలుపునిచ్చారు. జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా టి. బి. ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రామ్ ను మన జిల్లాలో నేటి నుండి ప్రారంబించ బడుతుందని చెప్పారు. ప్రాథమిక దశలోనే టీబీ వ్యాధిని గుర్తించి చికిత్స చేయడం, క్షయ వ్యాధి వ్యాప్తిని నిరోధించడం, క్షయ వ్యాధి వలన కలిగే మరణాలను తగ్గించడం, 2027 సంవత్సరం నాటికి భారతదేశంలో క్షయ వ్యాధిని నిర్మూలించడం లక్ష్యంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

**నిక్షయ మిత్ర పథకానికి విరాళాలు ఇవ్వండి**

టి.బి. వ్యాధిగ్రస్తులకు ఆరు నుండి ఎనిమిది నెలలు పాటు పోషకాహారం అందించడానికి నిక్షయ మిత్రలు వారిని దత్తత తీసుకొని వారికి పోషకాహారం కోసం నెలకు 500 నుండి 700 రూపాయలు వరకు అలా ఆరు నెలలకు 3000 నుండి 4200 రూపాయలు వరకు ఒక్కొక్క టి. బి. వ్యాధిగ్రస్తులకు ఆర్థిక సహాయం అందించేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**ఉదారత చాటుకున్న కలెక్టర్, జేసి, ఇతర అధికారులు**

జిల్లాలో నేటి నుండి టి. బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ లు ఒక్కొక్కరు ముగ్గురు క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని వారి పోషకాహారం కొరకు తమ సొంత నిధులు రూ.పదివేలు అందించడం జరిగింది. అలాగే డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీఓ శ్రీనివాసులు ఒక్కొక్కరు ఇద్దరి చొప్పున దత్తత తీసుకుని రూ. 5వేల రూపాయలు అందించారు. జిల్లా అధికారులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా తోచిన మేరకు ఆర్థిక సహాయం అందించి క్షయరహిత జిల్లా కొరకు కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం క్షయ వ్యాధి నిర్మూలనపై అవగాహన నిమిత్తం రూపొందించిన ప్రచార పోస్టర్లను జేసి, డిఆర్ఓ, ఆర్డిఓ, వైద్య శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, వైద్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

## -పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలలనుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు,

మిగతా 2లో



# మూలకు చేరిన సోలార్ ప్లాంటు

## -తాగునీటికి ఇబ్బందులు పడుతున్న ప్రజలు

## -పట్టించుకోని అధికార యంత్రాంగం



**సంబేపల్లి, మేజర్ న్యూస్:**మండల పరిధిలోని శెట్టిపల్లి పంచాయతీ నూతన గడ్డపల్లెలో గ్రామస్తులకు త్రాగినీటి సరఫరా కు సోలార్ ప్లాంటును అధికారులు ఏర్పాటు చేశారు. అయితే కొద్దిరోజులు ఈ ప్లాంట్ బాగా పనిచేస్తుంది తర్వాత మూలకు చేరింది వీటి మరమ్మతులను పట్టించుకోవాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో అక్కడ ఏర్పాటుచేసిన పలకాల కూడా మిగిలిపోయాయి అప్పటినుంచి గ్రామంలో నీటి సమస్య మొదలైంది విద్యుత్ మోటారు సోలా ద్వారా నడిచేది ప్రస్తుతం కరెంటు ఉంటే మోటారు నడుస్తుంది కరెంటు ఉన్న సమయంలో మాత్రమే తాగునీటిని పట్టుకోవాల్సి వస్తుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. సోలార్ను బాగు చేయించమని పలుమార్లు గ్రామస్తులు అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేని తెలియజేశారు. సంబంధిత అధికారులు స్పందించి సోలార్ ప్లాంట్ ను బాగు చేసి గ్రామస్తులకు నీటి సమస్యను తీర్చాలని కోరుతున్నారు.

## జిల్లా ఇన్‌చార్జి మంత్రిని కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు



**సిద్ధవటం మేజర్ న్యూస్:**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సవితమ్మను సోమవారం ఉదయం పెనుగొండ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన మంత్రివర్యులను సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితరులు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేయడమైనది వారు తెలియజేశారు

## విభిన్న ప్రతిభావంతులకు జీవనోపాధి సాధనాలు పంపిణీ



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందిస్తున్న జీవనోపాధి సాధనాలను సద్వినియోగం చేసుకొని తమ జీవితాన్ని మెరుగుపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్దుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆవరణలో 6 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.4.29 లక్షల విలువైన జీవనోపాధి సహాయక ఉపకరణాలను లబ్ధిదారులకు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు దివ్యాంగులను ఆదుకునేలా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు వసతులు అందించబడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ ఈ వాహనాలు, కృత్రిమ కాలు వారి స్వయం ఉపాధికి తోడ్పాటును అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఆర్.వి. కృష్ణ కిషోర్, వారి సిబ్బంది, జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాలు ఇచ్చి, పేదలకు కట్టించాలి




**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి ప్రభుత్వమే వాటిని కట్టించాలని ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు సాగు భూమి ఇవ్వాలని ఎటువంటి షరతులు లేకుండా రేషన్ కార్డులను మంజూరు చేయాలి ఇచ్చిన భూములకు ఆన్లైన్ చేసి పాసు బుక్కులు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పిఎల్ నరసింహులు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్యక్షతన సోమవారం తాసిల్దార్ కు కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడూరు మండలం అన్ని పంచాయతీ గ్రామాలలో ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ ఉన్నార్ను క్షానీ వారికీ ఇండ్లు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడుతూ చాలీచాలని కూలీలతో ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటూ దుర్భరమైన జీవితాన్ని బ్రతుకుతున్నారు ఇండ్లు లేక చిన్న చిన్న గుడిసెలు వేసుకుని ఉంటున్నారు. తుఫాను వంటి పెద్ద వర్షాలు వచ్చినప్పుడు ఆ గుడిసెలు లోకి నీళ్లు రావడం అవి కొట్టుకొని పోవడం వంటి ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు.కాబట్టి వీరికి తక్షణమే మూడు సెంట్లు భూమి ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇసుక, సిమ్మెంటు, ఇనుప, కడ్డీలు ఉచితంగా ఇవ్వాలని అలాగే ఎటువంటి షరతులు లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని చియ్యావరం పంచాయతీ ఎస్టి కాలనీ నిరుపేదలు ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి స్థలాలు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం అన్ని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, బికెఎంయు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## హీరోనారా రోహిత్ ని కలిసిన టిడిపి యువ నాయకులు



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం నక్కలపల్లి గ్రామంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు విగ్రహ ఆవిష్కరణకు ప్రత్యేక అతిథిగా వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు నారా రోహిత్ వేల మంది ప్రజల సమక్షంలో విగ్రహావిష్కరణ చేయడం జరిగింది తెలుగుదేశం యువ నాయకులు మల్లి మారోతు ఆయన కుమారుడు మర్యాదపూర్వకంగా కలిశారు మల్లి మా రోతుమాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కేంద్రం నుంచి భారీ స్థాయిలోనిధులు తీసుకొచ్చి రాష్ట్ర అభివృద్ధికి శక్తి వంచన లేకుండా చంద్రబాబు కృషి చేస్తున్నారని మా యువ నాయకుడు నారా లోకేష్ విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు భరోసా కనిపిస్తున్నారు అని అన్నారు అనుక్షణం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని కోరుకున్న వారిలో నారా రోహిత్ ముందంజలో ఉంటారని తెలుగుదేశం పార్టీ బలపడడంలో తను కూడా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని తెలిపారు నారా రోహిత్ ని కలవడం తనకు చాలా ఆనందంగా ఉందని కూడా ఆయన తెలియజేశారు

## అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

**- సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలి : సిపిఐ నాయకులు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలందరికీ పట్టణాలలో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు చొప్పున ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని,ఇంటి నిర్మణానికి 5 లక్షలు ఇవ్వాలని సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ,కృష్ణప్ప,నియోజవర్గ కార్యదర్శి కె.మురళి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదన్నారు. పేదలకు ఇచ్చిన ఇంటి స్థలాల హామీని తుంగలో తొక్కుతున్నాం ని, సచివాలయాలపైన కూటమి నాయకుల పెత్తనం పెరుగుతుందన్నారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం మదనపల్లిని జిల్లాగా ప్రకటిస్తామని,కడప బెంగుళూరు రైల్వే లైన్ మదనపల్లి మీదుగానే కొనసాగిస్తామని,బిటి కళాశాలను యూనివర్సిటీగా చేస్తామని హామీలు ఇచ్చారని,అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కిప్రభుత్వ మెడికల్ కళాశాలను పి4 విధానంలో మార్చారని,మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా కూటం ప్రభుత్వం స్పందించి ఇల్లు లేని పేదలందరికీ పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు,గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని,మదనపల్లి జిల్లాగా ప్రకటించాలని, బిటి కళాశాలను యూనివర్సిటీగా ప్రకటించాలని,కడప బెంగుళూరు రైల్వే లైను పనులు వెంటనే ప్రారంభించాలని,మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చంద్ర,సూరి,దేవా, తిరుమల,మస్తాన్,వాసు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు

**(మొదటి పేజీ తరువాయి)**భర్త అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్ లైన్ మోసం, ప్రేమపేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపించాలని, ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. రాయచోటి టౌన్ నుండి వికలాంగురాలు కాత్యాయని తన సమస్య చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. విషయం తెలుసుకున్న ఎస్పీ ఆమె వద్దకే వెళ్లి సమస్య విన్నారు. ఆమె ఇచ్చిన పిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో ఆమె సమస్యను పరిష్కరించాలని రాయచోటి అర్బన్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరిస్తామని ఎస్పీ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లో, సర్కిల్ కార్యాలయాలు, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. సదరు ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.



సూర్య www.suryaa.com

మంగళవారం
3 జూన్ 2025

## ప్రపంచ తెలుగు మహా సభలకు పసుపులేటి ఆహ్వానం



**నందలూరు మేజర్ న్యూస్:** కడప జిల్లా బ్రహ్మంగారి మఠం లోని శ్రీ అచలానంద ఆశ్రమములో ఈ నెల 8న జరుగనున్న కవి సమ్మేళనానికి సనాతన ధర్మసారధి బిరుదాంకితులు,ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు, రాజంపేట స్పెషల్ జ్యుడిషల్ మేజిస్ట్రేట్ డాక్టర్ పసుపులేటి శంకర్‌ను గౌరవ అతిధిగా ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు కేసిరాజు గజల్ శ్రీనివాస్ మరియు కడప జిల్లా సంచాలకులు బొల్లు రామమోహన్ సంయుక్తంగా ఆహ్వానించారు. గుంటూరులో 2026 జనవరి నెలలో శ్రీ సత్యసాయి స్పిరిట్యుట్ సిటీ మైదానములో జరిగే 3 వ ప్రపంచ తెలుగు మహాసభలకు స్ఫూర్తి దాయకంగా బ్రహ్మంగారి మఠం లో ఉపోదఘాత కవి సమ్మేళనం 500 కవులతో నిర్వహించ నున్నామన్నారు. తెలుగు భాషభివృద్ధికి, తెలుగు సాహిత్యభివృద్ధికి శంకర్ చేస్తున్న కృషిని గుర్తించి గౌరవ అతిధులుగా ఆహ్వానిస్తున్నామని గజల్ శ్రీనివాస్ తెలిపారు.ప్రపంచ తెలుగు మహాసభల ఉపోదఘాత కవిసమ్మేళనానికి తనను గౌరవ అతిధిగా ఆహ్వానించడం సంతోషంగా ఉందని డాక్టర్ శంకర్ తెలిపారు

## వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్న మాజీ సీఎం జగన్

**- వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా కితాబు**



**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారని వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు.ఇటీవల మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్,మున్సిపల్ చైర్పర్సన్ మనూజా రెడ్డి,వైసీపీ కౌన్సిలర్లు,నాయకులు తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన సంగతి విధితమే.వారితోపాటు వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా ఆయన సతీమణి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానాలు మాజీ ముఖ్యమంత్రి జగనన్నను కలిశారు.ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ రాజకీయాలలో విలువలు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన నాయకుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు.2024 ఎన్నికల అనంతరం ఆయన మనోధైర్యం కోల్పోకుండా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారన్నారు.తనను కలవడానికి వస్తున్న వైసిపి నాయకులు,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ జగన్ 2.0లో అందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తున్నారన్నారు.మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికిపుచ్చుకున్న జగన్ గత ఐదేళ్లలో సంక్షేమ పాలనకు సరైన నిర్వచనం చెప్పారన్నారు. అంతేకాకుండా మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారని, జగనన్న ఆప్యాయతను చిరకాలం గుర్తుంచుకుంటామన్నారు. హుందాగా వ్యవహరించడం,చిరునవ్వుతో పలకరించడం ఆయన మనస్తత్వానికి నిదర్శనమన్నారు.2029లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ఇంటి స్థలాలకోసం తహసిల్దార్‌కి వినతి పత్రం సమర్పించిన సిపిఐ పార్టీ



**రైల్వేకోడూరు, మేజర్ న్యూస్:**అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ కోడూరు మండల కార్యదర్శి దార్ల రాజశేఖర్ అధ్యక్షతన ఈరోజు తాసిల్దార్ కి కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి తహసిల్దార్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి కామ్రేడ్ పిఎల్ నరసింహులు , జిల్లా సిపిఐ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ తుమ్మల రాధాకృష్ణ హాజరవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ కోడూరు మండలం అన్ని పంచాయతీ గ్రామాలలో ఎస్సీ ఎస్టి బీసీ మైనారిటీ (ముస్లిమ్స్) ఉన్నారు వారిలో ఇండ్లు లేక ఒకే ఇంటిలో రెండు మూడు కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు పడుతూ చాలీచాలని కూలీలతో ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటూ దుర్భరమైన జీవితాన్ని బ్రతుకుతున్నారు ఇండ్లు లేక చిన్న చిన్న గుడిసెలు వేసుకుని ఉంటున్నారు తుఫాను వంటి పెద్ద వర్షాలు వచ్చినప్పుడు ఆ గుడిసెలు లోకి నీళ్లు రావడం అవి కొట్టుకొని పోవడం వంటి ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారు కాబట్టి వీరికి తక్షణమే మూడు సెంట్లు భూమి ఇచ్చి ఇండ్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయలు మంజూరు చేసి ఇసుక, సిమ్మెంటు, ఇనుప, కడ్డీలు ఉచితంగా ఇవ్వాలని అలాగే ఎటువంటి షరతులు లేకుండా రేషన్ కార్డులు మంజూరు చేయాలని చియ్యావరం పంచాయతీ ఎస్టి కాలనీ నిరుపేదలు ఇల్లు లేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు ఇంటి స్థలాలు మంజూరు చేసి ప్రతి కుటుంబానికి రెండు ఎకరాలు ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తున్నాం అన్ని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కోడూరు ఏరియా కార్యవర్గ జ్యోతి చిన్నయ్య, సిపిఐ కోడూరు మండల కార్యదర్శి బాల రాజశేఖర్ బి కే ఎన్ యు ఏరియా కార్యదర్శి జయరాం, సిపిఐ కోడూరు మండల సహాయ కార్యదర్శి, తేజ బి కే యం యు ఓబులవారిపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, రమణ శాఖా కార్యదర్శులు చింతం బుజ్జమ్మ, వసుంధర, హేమలత, రమాదేవి, సుబ్బమ్మ, ,అంకమ్మ,, ప్రవీణ్, వసంత, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇంటినివేశ స్థలాలు ఇవ్వాలి

**- సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి : సిపిఐ**



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు అర్హులైన పేదలందరికీ పట్టణాల్లో రెండు సెంట్లు,గ్రామాల్లో మూడు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించాలని,సూపర్ సిక్స్ హామీలు అమలుపరచాలనే డిమాండ్ల మీద రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆందోళనా కార్యక్రమాల్లో భాగంగా సిపిఐ బి కొత్తకోట మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డి,ఏఐటియుసి మండల కార్యదర్శి జి.రఘునాథలు మాట్లాడుతూ మేము అధికారంలోకి వస్తే పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు,పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం అనువైన చోట ఇస్తామని,ఇంటి నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు ఇస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి దాదాపు ఎడాది పూర్తవుతున్నా కూడా ఇంతవరకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు.మొదటి దశ ఉద్యమంలో భాగంగా సిపిఐ రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున పేదలను సమీకరించి సచివాలయాలు,మండల కార్యాలయాలు,జిల్లా కలెక్టరేట్లలో పెద్దఎత్తున ఇంటి స్థలాల కొరకు అర్జీలు సమర్పించామని, అయితే రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం కూడా పేదల పట్ల శ్రద్ధ చూపక కాలయాపన చేస్తున్నందుకు నిరసనగా మలిదశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సాయం ఐదు లక్షలకు పెంచాలని,ఇసుక,ఇటుక,సిమెంటు,స్టీలు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.బి.కొత్తకోట సర్వే నెంబర్ 1868/2,3 నందు 2013 సంవత్సరంలో 42 మంది పేదలకు రెవిన్యూ అధికారులు ఇంటినివేశ స్థలాలు మంజూరు చేశారని,సదరు లబ్ధిదారులకు స్థలాలు చూపడంలో అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో సదరు భూమిని అధికార పార్టీకి చెందిన నాయకులు కాజేయాలని చూస్తున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా లేవని అధికారులు శ్రద్ధచూపి సదరు లబ్ధిదారులకు స్థలాలు చూపాలని,గత వైసీపీ ప్రభుత్వంలో బి.కొత్తకోట పట్టణంలో 1000 మందికిపైగా పట్టాలిచ్చి,స్థలాలు చూపించడం మరిచారని, వారందరికీ వెంటనే ఇంటి స్థలాలు చూపించాలని,గత సంవత్సరం నవంబర్ నెలలో బి.కొత్తకోట మండల కార్యాలయం మరియు బీరింగి గ్రామ సచివాలయాలలో 600లకు పైగా పేదలు ఇచ్చిన అర్జీలను తక్షణమే విచారించి ఆన్ లైన్ నందు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం మండల తహసిల్దార్ మహమ్మద్ అజారుద్దీనుకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటీయూసీ నాయకులు జీ.నారాయణస్వామి, పి.మంజునాథ్,కే.రామంజులు,పి.నారాయణస్వామి,జి.శంకర,జి.ఎం. భాషా,వెంకటరమణ,నాగరాజు,సోము,రమేష్,ప్రభావతి,నీలావతి,చంద్రావతి,సరస్వతి,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీలను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

**-హామీలను అమలు చేయని ప్రభుత్వాన్ని ప్రశ్నిద్దాం**

**-చంద్రబాబు మోసాలను ఎండగడుతూ 4న వెన్నుపోటు దినం నిర్వహణ**

**-వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పిలుపు**

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేసిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అన్ని వర్గాల ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని , ఇందుకు నిరసనగా వైఎస్ఆర్ సిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ పిలుపుమేరకు జూన్ 4న వెన్నుపోటు దినాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రైతుల పంటల సాగుకు భరోసా లేదని, మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, విద్యార్థులకుతల్లికి వందనం లేదని, నిరుద్యోగ యువతకు భృతి ఇవ్వలేదని,అన్నదాత సుఖీభవ అందివ్వడం లేదన్నారు.సూపర్ సిక్స్ హామీలతో పాటు 143 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఏడాది కాలంలోనే రూ 1.50 లక్షల కోట్లును కూటమి ప్రభుత్వం అప్పులు చేసినప్పటికీ పెన్షన్ తప్ప ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.అప్పులు చేసిన డబ్బులు ఎక్కడికి పోతున్నాయన్నారు.గత జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోనే 90 శాతం హామీలను అమలు చేసి అప్పటి సీఎం జగన్ మాట నిలబెట్టుకున్నారన్నారు. పదవతరగతి మూల్యాంకనం లో ప్రభుత్వం విఫలమైంద న్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని,ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇవ్వాల్సిన పథకాల లబ్దిని తక్షణం అందించాలని డిమాండ్ చేస్తూ జూన్ 4న ఉదయం 9.30 గంటలకు రాయచోటి పట్టణములోని కడప రహదారి మార్గం రింగ్ రోడ్ అన్నమయ్య సర్కిల్ నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు శాంతియుత నిరసన ర్యాలీగా వెళ్లి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందచేయడం జరుగుతుందన్నారు. నియోజక వర్గ వ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు,శ్రేణులు, ప్రజలు, తరలి వచ్చి వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి తదితర వైఎస్ఆర్ సిపి నేతలు హాజరు కానున్నారని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.



# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరివాడు...



**పీలేరు మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందరివాడని రాష్ట్ర అభివృద్ధికి తర తమ బేధం చూపు లేదని పీలేరు శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం తెలిపారు. పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ 12వ చైర్మన్‌గా పురం రామ్మూర్తి సోమవారం కార్యాలయా వరణంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అన్ని విధాల గత పాలకులు నష్టపరిచారని చంద్రబాబు నాయుడు ఆ నష్టాలను అరిష్టాలను అధిగమించి వస్తున్నారని సంక్షేమ ఫలాలను అందరికీ అందిస్తున్నాడని తెలిపారు. నూతన చైర్మన్ పురం రామ్మూర్తి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో పీలేరు మార్కెట్ కమిటీ కు మంచి గుర్తింపు ఉందని ఆదాయంలో గ్రేడ్ వన్ గా ఉందని దీనిని మరింత అభివృద్ధి చేయుటకు చర్యలు తీసుకుం

నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

టానని శాసనసభ్యుల ద్వారా నిధులు మంజూరు చేయించి గిడ్డంగుల కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేయిస్తానని ప్రతి ఆదివారం జరిగే గొర్రెల మేకల పశువుల సంతలో వసతులు కల్పిస్తానని పరిపాలన పారదర్శకంగా చేస్తానని అవినీతికి తావు లేకుండా రుసుము వసూలలో ప్రతి రైతుకు, వ్యాపారస్తులకు రసీదులు ఇచ్చే విధంగా చూస్తానని పురం రామ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు షేక్ షఫీ ఉల్లాసాహెబ్, మల్లెల రెడ్డి భాష, లడ్డు జాఫర్, ఎల్లల రెడ్డప్ప రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కోటపల్లి బాబురెడ్డి, అమర్నాథ్ రెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, అత్తర్ చాన్ భాష, తదితరులు పాల్గొన్నారు.



# పొదలు కాదు...! విద్యుత్ స్తంభాలు...

**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి ఎదురుగా నిత్యం ప్రజలు రద్దీగా తిరిగే ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్ఫారం కు మరియు విద్యుత్ స్తంభాలకు చెట్లు తీగలు పూర్తిగా అల్లుకున్నాయి. మరమ్మత్తుల కోసం స్తంభాలు ఎక్కే పరిస్థితి కూడా లేకుండా పోతుంది. వీటి వల్ల ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని స్థానికులు వాపోతున్నారు. ప్రతి శనివారం మెయింటెనెన్స్ పేరుతో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తుంటారు. ప్రతిరోజు చూస్తూనే విద్యుత్ శాఖ అధికారులు వెళుతుంటారే తప్ప వాటిని తొలగించాలని ఆలోచన మాత్రం వారికి రాలేదు అని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వాటిని తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలని స్థానిక ప్రజలు వాపోతున్నారు.



# వైసీపీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపుతున్న మాజీ సీఎం జగన్



– వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా కితాబు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతున్నారని వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా పేర్కొన్నారు. ఇటీవల మదనపల్లె వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్, మున్సిపల్ చైర్పర్సన్ మనూజా రెడ్డి,వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన సంగతి విధితమే. వారితోపాటు వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఏ.కరీముల్లా ఆయన సతీమణి 14వ వార్డు కౌన్సిలర్ షేక్ షబానాలు మాజీ ముఖ్యమంత్రి జగనన్నను కలిశారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ రాజకీయాలలో విలువలు,విశ్వసనీయతకు పెద్దపీట వేసిన నాయకుడు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2024 ఎన్నికల అనంతరం ఆయన మనోధైర్యం కోల్పోకుండా కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నారన్నారు. తనను కలవడానికి వస్తున్న వైసిపి నాయకులు,కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తూ జగన్ 2.0లో అందరికీ న్యాయం చేస్తామని భరోసా కల్పిస్తున్నార న్నారు. మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న జగన్ గత ఐదేళ్లలో సంక్షేమ పాలనకు సరైన నిర్వచనంచెప్పారన్నారు. అంతేకాకుండామమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పలకరించారని,జగనన్న ఆప్యాయతను చిరకాలం గుర్తుంచుకుంటామన్నారు. హుందాగా వ్యవహరించడం,చిరునవ్వుతో పలకరించడం ఆయన మనస్తత్వానికి నిదర్శనమన్నారు. 2029లో మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకు నేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# టీడీపీకి పూర్వ వైభవం తీసుకొస్తాం..

మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి



**తంబళ్లపల్లె, మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె మండలం పంచాలమర్రి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి తెలిపారు. సోమవారం తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన పార్టీ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడుగా చంద్రమోహన్ రెడ్డి, కార్యదర్శిగా రామచంద్ర కమిటీ సభ్యు లు ఎన్నికయ్యారు. నూతన కమిటీ సభ్యులు తమ ఎన్నికకు సహకరించిన జయచంద్ర రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, సిద్ధమ్మ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసు కొస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాది జెడ్పిటిసి రామచంద్ర, గంగుల్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు నాగరత్నమ్మ,మాజీ సర్పంచ్ శంకర, వెంకట్ రెడ్డి, ఆనంద రెడ్డి, నరేంద్ర నాయుడు, నాయ కులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినాన్ని వైసీపీ శ్రేణులు జయప్రదం చేయాలి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి పిలుపు



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతామని జూన్ 4,2024 అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం హామీల అమలులో చేతులెత్తేసిందని,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జూన్ 4వ తేదీన వైకాపా అధినాయకత్వం ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మొలకలచెరువు సర్కిల్ నందు నిర్వహిస్తున్న వెన్నుపోటు దినాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా సోమవారం బి.కొత్తకోట లోని మాజీ ఎంపీపీ ఖలీల్ అహ్మద్ ఫామ్ హౌస్ నందు వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులతో కలిసి వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా నాయకులు నియోజవర్గం, మండల నాయకులు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కూటమి సర్కార్,ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా పెద్దఎత్తున వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జిల్లా అధ్యక్షుడు సాంబశివ, బిసి నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శేఖర్, గొల్లపల్లి సర్పంచ్ విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సుబ్బిరెడ్డి, నియో జకవర్గం బూత్ కమిటీ అధ్యక్షుడు రెడ్డి హరి, బి.కొత్తకోట పట్టణ అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,బి.కొత్తకోటమండలఉపాధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, మలకలచెరువు మండల జనరల్ సెక్రెటరీ నరసింహానాయుడు,సద్దాం, సంకు సబ్జీ,బలసర పెంట ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో యాషిక రెడ్డి ప్రతిభ...



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** ములకలచెరువు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు జి.అమరనాథ రెడ్డి, నీరజ ల కుమార్తె యాషిక రెడ్డి కి ఐఐటీ జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షలో అల్ ఇండియా 1372 ర్యాంక్, మరియు14 లక్షల మంది రాసిన జెఇఇ మెయిన్స్ లో 2833 వ ర్యాంక్ 3లక్షల మంది రాసిన తెలంగాణ ఈఏపీసెట్ లో 147 వ ర్యాంక్ సాధించింది. యాషిక రెడ్డికి ఇంటర్మీడియట్‌లో గ్రూప్స్‌లో 100శాతం మార్కులు సాధించింది. ప్రతిభ కనబరిచిమంచిర్యాంక్ సాధించిన యాషిక రెడ్డికి తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి వారి సతీమణి కల్పన రెడ్డి, ములకలచెరువు అడ్వకేట్ లక్ష్మీకాంత్, జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పి. కృష్ణారెడ్డి, ఉపాధ్యా యులు ప్రభాకర్ రెడ్డి,శ్రీధర్ బాబు, మతీన్ భాష, రాజారెడ్డి, కండక్టర్ శ్రీధర్ ,మెడికల్ స్టోర్ రమణ, తోట గిరిధర్, మ్ముజీబ్ బాషా, స్నేహితులు, బంధువులు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు..

# సంక్షేమ పథకాల అమలులో చేతులెత్తేసిన కూటమి సర్కార్




– వారి విధానాలకు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం – చైర్ పర్సన్ మనూజా రెడ్డి ఆధ్వర్యంలో గోడపత్రికల ఆవిష్కరణ

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** సంక్షేమ పథకాలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని మదనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి పేర్కొన్నారు. వైసిపి అధినాయకత్వం పిలుపుమేరకు జూన్ 4న తలపెట్టిన వెన్నుపోటు దినం గోడపత్రికలను సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు వైసీపీ కౌన్సిలర్లు,నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ బూటకపు హామీలతో గద్దెనెక్కిన కూటమి సర్కార్ ఏడాది పూర్తి అయిన సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. ప్రజలను నయవంచన చేయడం చంద్రబాబుకు కొత్తేమీ కాదని ఆమె విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలు గులు తీసుకొస్తామని చెప్పిన చంద్రబాబు పథకాలుఅమలు చేయకపోగా చార్జీల పెంపుతో ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారన్నారు. రైతులు, కార్మి కులు, మహిళలు,నిరుద్యోగులు,విద్యా ర్థులు ఇలా అన్ని రంగాల వారిని కూటమి ప్రభుత్వం మోసం చేసింద న్నారు. వారి విధానాలను ప్రజలకు వివరించడానికి జూన్ 4 బుధవారం మదనపల్లి పట్టణంలో వైకాపా సమ న్వయకర్త నిస్సార్ అహమద్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన వెన్నుపోటు దినానికి వైసీపీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏపీఎండీసీచైర్‌పర్సన్ షమీం అస్లాం,వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిఎస్.ఏ.కరీముల్లా,కౌన్సిలర్లుబిఏఖాజా, రేణుకమ్మ,ఎస్.వి.రమణ,రహీం,రామిశెట్టిశివయ్య, శ్రీనివాసులు,కో–ఆప్షన్‌సభ్యురాలుశారదరెడ్డి, నాయ కులు రఫీక్ అహమద్, ఇర్ఫాన్,సుధాకర్,లారా,చరణ్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన,నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలి




**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట పట్టణంలోని జెడ్పి గర్ల్స్ హైస్కూల్ నందు సోమవారం మధ్యాహ్న భోజనం వంట చేసేవారికి కుక్ కం హెల్పర్స్ ట్రైనింగ్ మరియు కుకింగ్ కాంపిటీషన్స్ ఎంఈఓ -2 డి సుబ్బ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు రుచికరమైన నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. వంట రూము పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని ,ప్రతిరోజు వంట పాత్రలు కడిగి వంట చేయాల న్నారు. పరిశుభ్రమైన మంచినీటితో వంట చేయాలని ఆయన తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజన పథకం లో పోషక విలువలు పిల్లల రుచికి తగినట్టుగా అనేక రకాల ఆహార పదార్థాలు మెనూలో చేర్చబడ్డాయని తగినంత ప్రోటీన్లు మరియు ఇతర అనుబంధ పోషకాలను అందించడానికి గుడ్లు, చిక్కి, రాగి జావా రూపంలో పోషక ఆహారం ఇవ్వబడుతుందని ప్రతిరోజు మెనూ ప్రకారం వంటలు చేయాలని ఆయన వివరించారు. పిల్లల శారీరక మానసిక పెరుగుదల అభివృద్ధికి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలతో కూడిన కూరగాయలను మధ్యాహ్న భోజన మెనూలో చేర్చబడ్డాయని ఆయన తెలియజేశారు. విద్యా ర్థులలో రక్తహీనత , పోషకాహార లోపాన్ని నిర్మూలిం చడానికి ఐరన్ లోపాన్ని పరిష్కరిస్తూ పోషకాహార ప్రమాణాలను మెరుగుపరచడానికి ఫోర్టి ఫైడ్ బియ్యం పాఠశాలలకు అందించబడుతుందని ఈ బియ్యం గింజ లు విటమిన్లు ఖనిజాల మిశ్రమంతో తయారు చేయ బడినవి ఇవి సాధారణ బియ్యం కంటే తేలికైనవని వంట చేసేటప్పుడు ఈ బియ్యపు గింజలు నీటిపై తేలుతాయి వంట చేసేవారు ఆ గింజలు పోకుండా జాగ్రత్తలు తీసు కోవాలని ఆయన వివరించారు. వంట కాంపిటీషన్లో గెలు పొందిన వారికి బహుమతులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఆఫీస్ మై స్ కోఆర్డినేటర్ పి. జిలాన్‌ఖాన్,సిఆర్పిసుబ్బరాయుడు, ఈశ్వర్ రెడ్డి, ముజఫర్ అహ్మద్, లక్ష్మీదేవి, మున్ని, వెంకట నరసమ్మ, గుల్జార్ బేగం, అవ్వరు వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# నక్కలపల్లిలో ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన నారా రోహిత్



**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మం డలం నక్కలపల్లి గ్రామంలో విశ్వవిఖ్యాత నట సార్వ భౌమ నందమూరి తారక రామారావువిగ్రహ ఆవిష్కరణ అత్యంత వైభవంగా వేల మంది కార్యకర్తల మధ్యలో వైభవంగా జరిగింది కోడూరు రాజకీయాలలో అతిరథ మహారథులందరూ హాజరైనారు విగ్రహ ఆవిష్కరణ చేసిన తర్వాత నారా రోహిత్ మాట్లాడుతూ అపార చాణిక్యుడు పరిపాలన అధ్యక్షుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా ఉన్న నారా చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అందుకు ఆయన నాయకత్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని కోరారు నందమూరి తారక రామారావు తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి అని సినిమాలలోనైనా రాజకీయాలలోనైనా నంద మూరిరామారావుకిఒకబ్రాండ్‌ఉందని అంతటి మహాను భావుడు విగ్రహ ఆవిష్కరణకు నన్ను ముఖ్య ఆహ్వా నితుడిగా పిలవడం తన అదృష్టమని ఆయన అన్నారు రాష్ట్ర చైర్మన్ కోటీశ్వర చౌదరి మాట్లాడుతూ నక్కలపల్లి గ్రామ ప్రజలు ఎన్టీఆర్‌ను ఎంతగా అభిమానిస్తారంటే ఒక గ్రామస్థాయిలో ఇంత భారీ స్థాయిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త గర్విం చాలని అలాగేచంద్రబాబునాయకత్వాన్నినారాలోకేష్ నాయక త్వాన్ని ప్రతి ఒక్కరూ బలపరచాలని ఆయన అన్నారు నక్కలపల్లి గ్రామ ప్రజలు నిద్రలేచిన వెంటనే దైవ సమా నులైన ఎన్టీఆర్ను చూసి తమ పనులు చేసుకో నీ విధంగా ఏర్పాటు చేశారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు ఇంచార్జ్ రూపానంద రెడ్డితెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడుమండల నాయకులు భారీ సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్నారు స్థానిక సర్పంచ్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు తర్వాత భారీ స్థాయిలో అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేయడం జరిగింది



# మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మాలతి

**కలికిరి మేజర్‌న్యూస్:** కలికిరి మార్కెట్ యార్డ్ చైర్మన్గా మాజీ జడ్పిటిసి మాలతి ప్రమాణ స్వీకారం చేశారు. సోమవారం ఉదయం కలికిరి మార్కెట్ యార్డులో ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి సరైన సమయంలో వారికి తగ్గ పదవులు వరిస్తాయని, పార్టీతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా కష్టపడే వారిని గుర్తిస్తారని అందులో భాగంగానే మాలతీకి చైర్మన్ పదవి, సనావుల్లా శ్రీనివాస్ వర్మ రాంబాబు సేవలు గుర్తించి వారికి డైరెక్టర్లుగా పదవులు వరించాయని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మాలతి మాట్లాడుతూ కలికిరి వ్యవసాయ మార్కెట్లో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే పరిష్కరించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తానని రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా కృషి చేస్తానని నాపై నమ్మకం ఉంచి చైర్మన్ పెదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి సహకరించిన టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం



డైరెక్టర్లుగా టిడిపి నాయకులు సనావుల్లా, శ్రీనివాస్ వర్మ, రాంబాబు, రాజగోపాల్ రెడ్డి, తేజ, జనసేన మండల అధ్యక్షుడు అస్లాం లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని, రైతు సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాణోత్సవ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీకర్ రెడ్డి, చంద్రారెడ్డి, మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, ఉపాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, నాయకులు ఎర్రం రెడ్డి, మల్ రెడ్డి, సహదేవరెడ్డి, అగస్తీస్వర్, ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షుడు వైజాగ్ భాష తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చైతన్య సంస్థలో వైభవంగా మురళీ మోహన్ యాదవ్ జన్మదిన వేడుకలు

– చిన్నారులు,వృద్ధులకు మిఠాయిలు పంపిణీ




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పుంగనూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మురళీ మోహన్ యాదవ్ పుట్టిన రోజు వేడుకలు సోమవారం చైతన్య సంస్థ అనాథ చిన్నారుల సమక్షంలో రాఘవేంద్ర యాదవ్,కొమ్ము హరిబాబు,సట్టా రెడ్డి శేఖర్, విడగొట్టు శివాజీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా చిన్నారుల చేత కేక్ కట్ చేయించి మురళి మోహన్ యాదవుకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యకర్తలు పిలిస్తే పలికే నాయకుడు, అందరివాడుగా మురళీ మోహన్ యాదవ్ గుర్తింపు తెచ్చుకు న్నారు.భవిష్యత్తు తరాలకు ఉజ్వలమైన దారి చూపాలనే మార్గ దర్శకుడు,సమాజంలో పేదల శ్రేయస్సు కోసం తనవంతు కృషి చేస్తున్నారని కొనియాడారు.పేద విద్యార్థులకు ఉచితంగా విద్య అందించడం,తనను నమ్మిన వారి కోసం ఎంత దూరం అయిన వెళ్లే గొప్ప వ్యక్తి అని కితాబునిచ్చారు.సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పనిచేసే మురళీ మోహన్ యాదవ్ దేవదేవుడు కలియుగ దైవం వేంకటేశ్వరస్వామిఆశీస్సులతోసుఖ, సంతో షాలతో జీవించాలని,ఇలాంటి పుట్టిన రోజు వేడుకలుమరెన్నోజరుపుకోవాలని, భవి ష్యత్తులోఉన్నతపదవులుఅలంకరిం చాలని ఆకాంక్షించారు.అనంతరంచిన్నారు లకు స్వీట్లు,కేక్‌పంచిపెట్టారు.ఈ కార్యక్ర మంలో చైతన్య సర్వీస్ సొసైటీ నిర్వహకులు ఎంపీ ఆనందన్,ఆనంద కృష్ణ చరణ్ పాల్గొన్నారు.

# టమోటో మార్కెట్ యార్డును మరోచోటుకి తరలించాలి

– పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి – సిపిఎం జిల్లా కార్యదర్శి పోతగాళ్ళ శ్రీనివాసులు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి పట్టణం స్థానిక నీరు గట్టువారిపల్లి నందు గల టమోటో మార్కెట్ యార్డును ప్రస్తుతం ఉన్న ప్రాంతం నుండి వేరే చోటికి తరలించాలని కోరుతూ సబ్ కలెక్టరుకు అన్నమయ్య జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ మార్కెట్ యార్డ్ కు మదనపల్లె మండల ంతోపాటు కురబల కోట,నిమ్మన పల్లి,రామసముద్రం,బి.కొత్త కోట, మొలకల చెరువు, పిటియం,పెద్దమండ్యం మండలాలతో పాటు కర్ణా టక రాష్ట్రంలోని రైతులు టమోటాలను తీసుకువచ్చి విక్రయిస్తున్నా రని తెలిపారు.ఇక్కడ కోసుగోలు చేసిన టొమోటోలను వ్యాపారులు ఇతర ప్రాంతాల్లో విక్రయిస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యంగా సీజనులో మామిడి కాయలను తరలిస్తున్నారని,దీంతో ప్రతి రోజు వందలాది వాహనాల్లో కాయలను మార్కెట్ కు తీసుకురావడం వలన ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని పేర్కొన్నారు.కదిరి రోడ్డులోని అన్న మయ్య సర్కిల్ నుండి రింగ్ రోడ్డు మీదుగా మార్కెట్ యార్డ్ వరకు వందలసంఖ్యలోవాహనాలురావడంవలనపట్టణంలోకి వచ్చే ప్రయాణి కులు,వాహనాలు,విద్యార్థులు,అవస్థలు పడుతున్నారన్నారు.ఈ నేప థ్యంలోమార్కెట్‌యార్డును ఊరు బయటికి తరలించాలని, పట్టణం లో ట్రాఫిక్ సమస్య పరిష్కారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐటి యుసిడివిజన్‌కన్వినర్‌జి.కృష్ణమూర్తితోపాటుపలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన రుసుమే చెల్లించాలి

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలంలో గ్రామల సచివాలయ పరిధిలో అభ్యర్థులు కొత్త రేషన్ కార్డు నమోదు కొరకైన లేక రేషన్ కార్డులోని పేర్లు మార్పు కైనా ప్రభుత్వాన్ని నిర్ణయించిన పాత కార్డు వారు 24 రూపాయలు కొత్త కార్డు వారు 48 రూపాయల మాత్రమే ప్రభుత్వ రుసుము చెల్లించాలని ఎంపీడీవో సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తెలియజేస్తూ గ్రామ సచివాలయ పరిధిలో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు రేషన్ కార్డు కొరకు లబ్ధిదారుల నుంచి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని సమా చారంతో ఈ ప్రకటన చేయడం జర ంగుతుందని ఎవరైనా అలా తీసుకున్న ఎడల చట్టపరమైన చర్యలకు బాధితులు అవుతారని అలాగే బాధ్యతలు కూడా బాధ్యతగా వ్యవహరించాలని తెలిపారు.

# వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



**రైల్వేకోడూరు మేజర్ న్యూస్ :** రైల్వేకోడూరు సిల్వర్ బెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు లో 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయుకార్యక్రమం జరి గినది. ఈ కార్యక్రమమునకు సహక రించిన దాతలకు మరియు స్కూల్ యాజమాన్యం కు డాక్టర్స్ కు పద్మ తేజ భవ్య తేజ్ కాలేజ్ ఆఫ్ హెల్త్ సైన్స్ విద్యార్థులకు వాసవి క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణధన్యవాదాలుతెలియ జేయ డం జరిగింది. కార్యక్ర మంలో వి206 డిస్టిక్ వైస్‌గవర్నర్‌పెండ్యాలవిజయ్‌కుమార్ రీజనల్ చైర్మన్ గాదం సెట్టి సుమన్ కుమార్ జోన్ చైర్మన్‌వేమమంజులదశరథ, పెసల పద్మావతి , బైసాని చైతన్య శ్రీ క్లబ్ సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# శ్రీ పాలేటి గంగమ్మను దర్శించుకున్న పసుపులేటి చలపతి

– ఆలయ సాంప్రదాయాలతో సన్మానించిన కమిటీ సభ్యులు



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** చిప్పిలి గ్రామదేవత శ్రీ పాలేటి గంగమ్మను సోమ వారం కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన తనయుడు పసుపులేటి శశికుమార్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి చలపతి కుటుంబ సభ్యులను ఆలయ సాంప్రదా యాల మేరకు సన్మానించి,అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి, తీర్థప్రసాదాలను అంద జేశారు. కోర్కెలు తీర్చే కల్పవల్లి, వరాలిచ్చే తల్లిగా శ్రీ పాలేటి గంగమ్మ ప్రసిద్ధిగాంచార న్నారు. ప్రతిరోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, విశేష పూజలు అద్భుతంగా జరుగుతు న్నాయని కితాబు నిచ్చారు. చిప్పిలి గ్రామ స్తులు, సహకారంతో ఆలయగర్భగుడి పునః నిర్మాణం అద్భుతంగా జరిగిందని,ఇదే స్ఫూర్తితో ఆలయ నిర్మాణం జరుగుతుందనిఆయనధీమావ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలోఆలయకమిటీచైర్మన్ విశ్వనాథ్ రెడ్డి,మాజీసైనికులుశివారెడ్డి,మల్లికార్జున రెడ్డి, పసుపులేటివరప్రసాద్,పోలిశెట్టిశ్రీనివా సు లు,పోలీశెట్టి మనోజ్ తదితరులుపాల్గొన్నారు.

# టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని విజయంతం చేద్దాం

– ఏఓ రాఘవేంద్ర రావు,డిప్యూటీ డీఎం హెచ్ఓ డాక్టర్ రమేష్ బాబు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** టి.బి.ముక్త్ భారత్ అభియాన్ కార్యక్ర మమాన్ని విజయవంతం చేద్దామని మదన పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి రాఘవేంద్ర మరియు డిప్యూటీ డిఎం హెచ్ఓ డాక్టర్ రమేష్ బాబు పేర్కొ న్నారు. టి.బి.ముక్త్ భారత్ అభియాన్ 100 రోజుల కార్యక్రమం సోమవారం నుండి నిర్వ హిం చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పట్టణాలలో గ్రామాలలో టిబి కేసులను వేగంగా గుర్తిం చడం, మరణాలను తగ్గించడం కొత్త కేసులను గుర్తిండం వంటి అంశాలే ప్రధాన లక్ష్యంగా ప్రారంభించడం జరిగిందని తెలి పారు. ఇందులో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ఇంటింటి సర్వే నిర్వహించి పొగ త్రాగు వారిని,మద్యం సేవించు వారిని, గతంలో టి.బి జబ్బు వచ్చి భాగైన వారిని, హెచ్.ఐ.వి పాజిటివ్ వారిని,బి.ఎమ్.ఐ 18 కంటే తక్కువ ఉన్న వారిని, గర్భవతులను, షుగర్ ఉన్న వారిని గుర్తించి వారిలో రెండు వారాల మించి దగ్గు ఉన్న,శ్వాస తీసుకోవడం కష్టంగా ఉన్న,రాత్రి జ్వరం,రాత్రిపూట చెమ టలు, ఆకలి మందగించడం,ఛాతీ నొప్పి, మెడలో వాపు,గళ్లలో రక్తం పడడం వంటి లక్షణాలలో ఏ ఒక్క లక్షణం ఉన్నా వారికి గళ్ళ పరీక్షలు నిర్వహించి,వారికి పాజిటివ్ వచ్చిన యెడల ఆరునెలల చికిత్స ఉచితంగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. చికిత్స సమయంలో రోగి ఖాతాలో రూ. 1000 జమ చేయడం జరుగుతుందన్నారు. మంచి పౌష్టికా హారం తీసుకోవడం కోసం ఈపైకం వారికి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఒకవేళ గళ్ళలో టిబి నిర్ధారణ కాకపోతే ఉచితంగా ఎక్స్ రే తీపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోముందస్తుగాగ్రామ పట్టణలలో కల సచివాలయం వారిగా ముం దస్తు మైక్రో యాక్షన్‌ప్లాన్ తీసుకొని, పట్టణాలలో పంచా యతీలలో టిబి ఛాంపియన్ల సహకారంతో టిబివ్యాధి మీద అవగాహన కల్పిస్తూ నిర్ధారిత టిబి పేషంట్ లకు దాతల సహకారంతో న్యూట్రీషన్ కిట్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకే టర్ మహమ్మద్‌రఫీ,టి.బి.పర్యవేక్షకులు ప్రభాకర్, నాగిరెడ్డి, దయాలన్, సబ్‌యూనిట్ ఆఫీసర్ ఖలీల్‌మదనపల్లిటి.బి.యూనిట్ సిబ్బంది శా ంతి,వనజకుమారి,సుశీల,తరుణ్,సునీత ఆరో గ్యకార్యకర్తలు,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా షేక్ ఇర్ఫాన్ నూతన గృహప్రవేశ మహోత్సవం

– హాజరైన పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి,వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** కొత్తఇండ్లు సర్పంచ్ ఆసియా బేగం కుమారుడు,వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం సంయుక్త కార్యదర్శి షేక్ ఇర్ఫాన్ మదనపల్లె రూరల్,కొత్తఇండ్లు పంచాయతీ తాళ్ళసుబ్బన్న వీధిలో నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం అట్టహాసంగా జరి గింది. షేక్ ఇర్ఫాన్ ఆత్మీయ ఆహ్వానం మేరకు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి,నిస్సార్ అహమ్మద్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా వీరికి షేక్ ఇర్ఫాన్ కుటుంబ సభ్యులు ఘనంగా స్వాగతం పలికి,పూలమాలలు వేసి దుశ్శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు, కార్యకర్తలను పెది ్దరెడ్డి సుధీర్ రెడ్డి పేరుపేరునా పలకరించి యోగక్షేమాలు తెలు సు కున్నారు. వైసిపి నాయకులు తరలి రావడంతో షేక్ ఇర్ఫాన్ నూతన నివాసంలోసందడివాతావరణం నెలకొంది. అనంతరం అందరూ కలిసి విందుభోజనంచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మనూ జారెడ్డి,వైకాపారాష్ట్రమైనార్టీకార్యదర్శిఎస్.ఏ.కరీముల్లా, వైసిపి యువ నాయకులులియాఖత్‌అలీ,ఖాదర్‌భాయ్,దండుశేఖర్‌రెడ్డి,వెలుగు చం ద్ర,తట్టిశ్రీనివాసులురెడ్డి,కేశవరెడ్డి,నాగరాజ,శరత్‌రెడ్డి,హర్షవర్ధ న్‌రెడ్డి, వెంకట్రమణారెడ్డి,ఇస్మాయిల్,కొత్తపల్లెమహేష్,చిప్పిలి మల్లికా ర్జునరెడ్డి తోపాటుపెద్దసంఖ్యలోవైసిపినాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

# ఆక్రమణలకు పాల్పడితే ఏ కులం వాడైనా శిక్షర్హుడే : సర్పంచ్ సంయుక్త




**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడపజిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గము జనసేనపార్టీ పార్టీ కార్యాలయంలో జరిగిన పత్రికాసమావేశంలో మైసూరు వారిపల్లి సర్పంచ్ సంయుక్త మాట్లాడుతూ రెండు రోజులుగా మా పంచాయతిలోని 2085 సర్వే నెంబర్ భూమిపైపేదదళితులభూమి దౌర్జన్యంగా లాక్కొంటున్నట్లు, అసలు ఏ సంబంధం లేని మా రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పై కులంకార్డు ఉపయోగించి దిగజారుడు విమర్శలు చేస్తున్న వారిచర్యలను తీవ్రంగా ఖండి స్తున్నాము అన్నారు..చట్టము ముందు అందరూ సమానమే ఇలా ఫేక్ న్యూస్ సృష్టించి, వీడియోలు చేసి ఆయన మీద రుద్దాలానుకోవడం సిగ్గుచేటు దీనివెనుక ఉన్న వాళ్లకు ఒకటే చెబుతున్నాము ఆయన మాట్లాడినట్లు నిరూపిస్తే సర్పంచ్ పదవికి రాజీనామా చేస్తాను అని సవాల్ విసిరారు.. రాష్ట్ర స్థాయిలో తాతంశెట్టి నాగేంద్ర అంటే తెరచిన పుస్తకం అని ఆయన లాగా పనిచేయలేక ఇలా కుట్రలు పన్నడం తగదని, చేతనైతే ఆయనలాగా ప్రజలకు పనిచేయాలని దీని వెనుకవున్నసన్నాసులకు తెలియచేస్తున్నాను అని ఘాటుగా విమర్శించారు..అసలు ఆరోపణలు చేసిన జయ రామయ్యకు నాగేంద్ర అన్న ఎవరోకూడా తెలియదు... నిజమైన భూ ఆక్రమణ దారుడు జయరామయ్య అని, చట్టము ముందు అందరూ సమానమే అన్నారు.. అతనికి ఉన్న పాస్ బుక్, పేపర్స్ అన్ని ఫేక్ అని అధికారులు తెల్చే సరికి ఇలాంటి పనులకు పూనుకోవడం తగదన్నారు.. మార్కెట్ కమిటీ చైర్మెన్ శ్రీమతి వరలక్ష్మి గారు మాట్లాడుతూ నాగేంద్ర అన్న, మరియు మా కుటుంబ సభ్యులు పగడాల చంద్ర శేఖర్, వెంకటేష్ గార్లపై చేస్తున్న ఫేక్ ఆరోపణలపై కులం పేరుతో మాట్లాడినట్లు నిరూపిస్తే పదవికి రాజానామా చేస్తానని సవాల్ విసిరారు...పవనన్న ఆశయాలకు తోడుగా ముస్లిం సమాజానికి ప్రార్థనలకు ఇవ్వాలనుకుని నిర్ణయం పెద్దలు తీసున్నారని, ఇలాంటి ఉన్నత ఆశయాలతో ముందుకు వెలుచున్న నాగేంద్రన్న పై కులం కార్డు ఉపయోగించి అసత్య ఆరోపణలు చేయడం తగదు చట్టము ముందు అందరూ సమానమే అన్నారు... జనసేన శ్రేణుల తరుపున ఆలం రమేష్ మాట్లాడుతూ అభూమికి హై కోర్ట్ లో సంయుక్త, నాగేంద్రన్న పేర్లతో స్టే తెచ్చినది నేనేనని, అక్కడ మాదిగలకు సంబందించిన జయరామయ్య ఒక్కడిదే ప్రభుత్వం క్లీన్ చేయలేదని బలిజ సామాజిక వర్గానికి సంబందించిన వ్యక్తుల భూములు కూడా ఆక్రమణల నుండి తొలగించారని గుర్తుంచు కోవాలన్నారు... గౌరవ సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం వంక పోరంబోకులో ఎలాంటి కట్టడాలు ఉండవని, ఎలాంటి బుక్కులు, పేపర్స్ వీటికి ఉండవని సామూ హికంగా వాడుకోవడం తప్ప ఆక్రమించి భూములుగా చూపడం తగదు అన్నారు...మా నాయకుడిపై చేస్తున్న ఆరోపణలు దమ్ముంటే నిరూపించాలన్నారు.. వీరితో పాటు ఐదు మండలాల జనసేన పార్టీ నాయకులు, దళిత నాయకులు తాతంశెట్టి నాగేంద్రపై వచ్చిన ఆరోపణలను ముక్త కంఠంతో ఖండి%శీ%చారు ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మెన్ వరలక్ష్మి గారు సర్పంచ్ సంయుక్త గారు ఆలం రమేష్ మాదాసు నరసింహ పసుపులేటి వెంకట రమణ సాదు కిషోర్ నాగోల్ అమర్నాథ్ దళిత నాయకులు బీరం నవీన్. సింగనమాల రామ్మూర్తి కనుపర్తి శంకరయ్య కంచర్ల సుధీర్ రెడ్డి పసుపులేటి వెంకటరమణ గొబ్బూరు హరి షేక్ రియాజ్ పగడాల శివ తుపాకుల పెంచలయ్య సువారపు హరి ప్రసాద్ అబ్బిగారి శివ, బందిల చక్రి, లింగం మణి మొదలవారు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com


# ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని నిలదీస్తాం



**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచి కాలయాపన చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే కె శ్రీనివాసులు అన్నారు. సోమవారం రైల్వేకోడూరు పట్టణం లోని వైసీపీ కార్యాలయం నందు విద్రోహదినం గోడ పత్రాలను ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుంచి ప్రజలకు టెన్షన్ ఇస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత డబ్బా కొట్టుకోవడం తప్ప హామీలన్నీ గాలికి వదిలేసారని వారు విమర్శించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ అని సూపర్ ప్లాప్ అయ్యారని వారు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధిని మరిచి కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని తీవ్రంగా విమర్శించారు. అందుకు నిరసనగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జూన్ 4న విద్రోహదినంగా పాటిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నిరసనను తెలియజేస్తున్నామని ఈ కార్యక్రమానికి నాయకులంతా కార్యకర్తలు మొత్తం పాల్గొని విద్రోహ దినాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు వెలగచర్ల శివప్రసాద్ రెడ్డి జడ్పిటిసి పాలింకోట రత్నమ్మ హరికృష్ణ రెడ్డి ప్రభాకర్ శివయ్య ఆర్వి రమణ మజీద్ కోడూరు మస్తాన్ గునిశెట్టి రమేష్ వైయస్ కరిముల్లా చైతన్య రమేష్ రెడ్డి బూంపల్లి నాగరాజు ఆంజనేయులు తో పాటు వైసిపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు



# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



**వీరబల్లి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ పార్టీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి టీవీ ఆదేశాల మేరకు రాష్ట్రమంతా జూన్ 4వ తేదీ అనగా బుధవారం జరగబోయే వెన్నుపోటు దినం కార్యక్రమం పోస్టర్ ను వీరబల్లి మండల కేంద్రం బస్టాండ్ ఆవరణంలో గల వైఎస్సార్ విగ్రహం వద్ద వీరబల్లి మండలం పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు అందరూ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం అవుతున్నా,ఎన్నికల్లో ఏవైతే సూపర్ సిక్స్ పథకాలు ఇంకా ఎన్నో హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసగించి, హామీలు గాలికి వదిలేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని,కావున జూన్ 4 వ తేదీన రాజంపేట నందు జరిగే వెన్నుపోటు దినం కార్యక్రమానికి నాయకులు, ప్రజలు, యువత చంద్రబాబు హామీలను నమ్మి ఓట్లు వేసి మోసపోయిన అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరబల్లి మాజీ ఎంపిపి గాలివీటి. విజయ భాస్కర్ రెడ్డి, వీరబల్లి మండలం ఎంపీపీ గాలివీటి. రాజేంద్రనాథ్ రెడ్డి, పంచాయతీ రాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాలివీటి.వీరనాగిరెడ్డి,రాజంపేట నియోజవర్గం వైసీపీ నాయకులు గాలివీటి.మదన్ రెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గాలివీటి. వివేకానంద రెడ్డి,వీరబల్లి మండల పార్టీ కన్వీనర్ మణి రాజు మండల రైతు విభాగం అధ్యక్షులు శ్రీరాములు రెడ్డి, సర్పంచులుగోపినాథ్‌రెడ్డి,శివరాం,ఎంపీటీసీలు సుబ్బ రామరాజు,జిల్లా సోషల్ మీడియా ప్రెసిడెంట్ నరేష్ స్వామి,వీరబల్లి మండలం ప్రధాన కార్యదర్శులు సీతారామరాజు,విశ్వనాథ రెడ్డి, కార్యదర్శులు వెంకట రామరాజు,మండల కార్యదర్శులు బీవీ రమణ, హసన్ బాషా,ఈసీ మెంబెర్స్ సురేంద్ర,మండల యూత్ ప్రెసిడెంట్ షాహీర్ బాషా,సోషల్ మీడియా రెడ్డెయ్య నాయుడు,మండల సోషల్ మీడియా కన్వీనర్ శివ రామకృష్ణ,మండల స్టూడెంట్ వింగ్ ప్రెసిడెంట్ చక్రధర్ నాయుడు, మండల వాలంటీర్ వింగ్ ప్రెసిడెంట్ సాయి కుమార్ రాజు,వార్డు మెంబెర్‌జెగిలి బాబు గౌడ్,వైసీపీ నాయకులు ముసల్ రాజు,రామకృష్ణా రెడ్డి,హరినాధ్ రెడ్డి,రామకృష్ణ, గౌసపీర్, షఫీ, రాచన్న, శివయ్య, యుగంధర్,శివ,గుణశేఖర్,మల్లేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కురువంకలో తాగునీటి బోరు ప్రారంభించిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

– టిడిపి యువ నాయకుడు పసుపులేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** కురవంక పంచాయతీ నందు ఎమ్మెల్యే షాజహాన్ ఆదేశాల మేరకు ప్రజల సౌకర్యార్థం కురవంక ఇంచార్జి వినోద్ కుమార్ పసుపులేటి ఆధ్వర్యంలో త్రాగునీటి బోరు వేయగా పుష్కలంగా నీరుపడ్డాయి.దీంతో ఆదివారం ఎమ్మెల్యే జహా స్టార్టర్ ఆన్ చేసి బోరును ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యేకి యువ నాయకుడు పసుపులేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడడమే తన సంకల్పమన్నారు.కురవంక ప్రజల త్రాగునీటి అవసరార్థం వేసిన బోరులో పుష్కలంగా నీరుపడడం శుభపరిణామమన్నారు.ఇందుకు చొరవ చూపిన వినోద్ కుమార్,ఇతర నాయకులను ఆయన అభినందించారు.అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ అహర్నిశలు ప్రజా శ్రేయస్సు పరితపిస్తున్న నాయకుడు ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు.ప్రజా సంక్షేమం,పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేయస్సు కోసం నిర్విరామంగా పనిచేస్తున్నారని కొనియాడారు. అటువంటి నాయకుడు ఆధ్వర్యంలో పని చేయడం గర్వంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్పురి రమేష్,జేసీబీ వేణు,బైగారి భారతి రాజా నాయుడు, పసుపులేటి వేణు గోపాల్, షాకీర్,రామకృష్ణ,ఈశ్వర నాయుడు, మంజునాథ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# వెన్నుపోటు దినం పోస్టర్ ఆవిష్కరణ



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని వెన్నుపోటు దినం పోస్టర్ను వైసిపి నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సర్కిల్లోని వైయస్సార్ రవీంద్రారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వైసిపి నాయకులను కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఎన్నో మోసపూరిత హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చలేదని వారు పేర్కొన్నారు.ఈకార్యక్రమంలోవైసీపీ మండల కన్వీనర్‌రామస్వామిరెడ్డిరైతువిభాగం నాయకుడుఆరంరెడ్డి.జెడ్పిటిసి ఇస్మాయిల్. మైనార్టీ నాయకుడు రెహమాన్ ఖాన్. సర్పంచ్ రామ జయచంద్ర. ఎంపీటీసీ నసీమాబాను. మాజీ ఎంపిటిసి మహబూబ్ బాషా. మాజీ సర్పంచ్ ఆదంఖాన్. వైసిపి నాయకులుబేరిపల్లి రఫిక్ ,బెల్లం సంజీవరెడ్డి. నాగార్జున రెడ్డి. శంకర్. వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యోగకు స్థల పరిశీలించిన కడప ఆర్డిఓ



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన సిద్ధవటం పురావస్తు శాఖకోటలోయోగాంధ్ర, 2025, జిల్లా స్థాయి కార్యక్రమంలో భాగంగా సిద్ధవటంలో 5 తేదీన యోగ కార్యక్రమం నిర్వహిం చడానికి పురావస్తు శాఖ కోటలో గార్డెన్ స్థలాన్ని కడప ఆర్టీవోజాన్‌ఇర్విన్‌సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా కడప ఆర్టీవో మాట్లాడుతూ జూన్ 5వ తేదీ ఉదయం, 6 గం, నుండి 8 గంటలవరకుయోగాంధ్ర 2025 జిల్లా స్థాయి కార్యక్రమంలోభాగంగా కోట గార్డెన్ స్థలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మని ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో పాల్గొనాలని తెలిపారుకార్యక్రమంలో మండల తహశీల్దార్ ఆకులతిరుమలబాబు,ఎంపీడీవోఫణి రాజకుమారి, పురావస్తు శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# టీవీ వ్యాప్తిని గుర్తించాలి,క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

రాయవరం ప్రధాన వైద్యులు శేఖర్ రెడ్డి

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** టీవీ ముక్తాభియాన్ కింద రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు మూడు రోజుల్లో టీవీ వ్యాప్తిని దుస్తులను గుర్తించుటలో భాగంగా క్షయ వ్యాధి పోయే అవగాహన కనిపించడం ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ రెండు వారాలపై దగ్గు సాయంకాలం జ్వరం రావడం బరువు తగ్గడం ఆకలి మందగించడం జాతుల్లో నొప్పి రావడం తగ్గినప్పుడు గళ్ళతో పాటు రక్తం పడడం టీవీ వ్యాధి లక్షణాలని టీవీ వ్యాధిని గళ్ళ పరీక్ష చేయడం వలన నిర్ధారించవచ్చని ఈ వ్యాధి ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వాళ్లకు శాకాహార లోపం ఉండే వారికి షుగర్ వ్యాధిగ్రస్తులకు పొగ తాగే వాళ్లకు మందు తాగే వాళ్లకు పాత టీవీ పేషెంట్లు ఉన్న ఇంటిలోని మిగతా వాళ్లకు వచ్చే అవకాశం ఉందని అలాగే టీవీ వ్యాధి హెచ్ఐవి రోగులకు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అలాంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు టీవీ పరీక్ష ఉచితంగా చేయించుకునిమందులుఉచితంగా పొందవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్వో వీరనారాయణ, సూపర్వైజర్ ఎల్లమ్మ, ఫారంసిస్ట్ నటేష్, స్టాఫ్ నర్సులు అనూష, హేమ, ఎల్ టి శ్రీనివాసులు, సిహెచ్ఓ సెల్మోహన్ తదితరులు పాల్గొన్నారు



## ప్రధానోపాధ్యాయులుగా రామకృష్ణ బాధ్యతల స్వీకరణ



**సంబేపల్లి మేజర్‌న్యూస్:** సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా సుంకర రామకృష్ణ సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. లక్కిరెడ్డిపల్లి మండలం జాంద్రపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న రామకృష్ణ బదిలీపై ఇక్కడికి వచ్చారు. సంబేపల్లి మండలం పెద్ద జంగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కూడా పనిచేశారు. అన్నమయ్య జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులుగా సేవలను అందిస్తున్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి తన ప్రధాన లక్ష్మమని అన్నారు. చదువు పరంగా విద్యార్థుల పురోభివృద్ధికి కృషి చేస్తానని, గొప్ప కీర్తి కలిగిన సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరు ప్రతిష్టలు పెంపొందింప చేస్తానని అన్నారు. చదువుపరంగా ఉజ్వల భవిష్యత్తును ఆశిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వైపుకు అడుగులు వేయాలని ఆయన సూచించారు. సంబేపల్లి హై స్కూల్ అభివృద్ధికి విశేష కృషి చేసిన మడితాటి నరసింహారెడ్డి డైట్ కళాశాల సీనియర్ లెక్చరర్ గా వెళ్లడంవలనఆయనస్థానంలో బాధ్యతలు చేపట్టారు.ప్రధానోపాధ్యాయులుగాపదవీబాధ్యతలు చేపట్టినరామకృష్ణకు పాఠశాల సిబ్బంది ఘన స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు రెడ్డయ్య రెడ్డి, చంద్రశేఖర్ శెట్టి ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి మదనపల్లె కోర్టులో గంగమ్మ జాతర

– జయప్రదం చేయాలని ఆలయ కమిటీ పిలుపు



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె పట్టణంలో ప్రసిద్ధి చెందిన కోర్టులో గంగమ్మ జాతరను మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీసభ్యులు వేణుగోపాల్‌నాయుడు,కరుణాకర్‌నాయుడు,ప్రభాకర్ నాయు డు,మహేష్,శ్రీనివాస్‌నాయుడు, దేవేంద్ర, కృష్ణ కుమారి,రంగప్పనాయుడు, చిన్న రెడ్డెప్ప,ఆర్.సి.శ్రీనివాస్ నాయుడు,మల్లికార్జున,చిన్న రెడ్డెప్ప ,శ్రీనివాసులు నాయుడులు తెలిపారు.మంగళవారం రాత్రి అత్యంత వైభవంగా అమ్మవారి జాతర జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా బళ్లారి డ్రమ్స్,కోలాటలు చెక్క భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు .భక్తులు డీలు,బోనాలు మోస్తారనితెలిపారు. బుధవారం పగలుతిరుణాల ఉంటుందని తెలిపారు.కావున భక్తులు అధికసంఖ్యలోహాజరైజాతరనుజయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం జరిగిందని వెల్లడించారు.

## వికసిత్, కృషి సంకల్ప అభియాస్ పథకంపై రైతులకు అవగాహన

జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు



**సిద్ధవటం మేజర్ న్యూస్ :** వికసిత్ కృషి సంకల్ప అభియాస్ పథకంపై మండల కేంద్రమైన సిద్దవటం ఎంపీడీవో సభా భవనంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించి సూచనలు అందించారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఐ, నాగేశ్వరరావు సోమవారం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పీఎం కిసాన్ పథకంపై ప్రతి రైతుకు అవగాహన కలిగి ఉండాలని రైతులకు ఎరువులు రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలిపారు. వరి ,సజ్జ, చిరుధాన్యాలు, సాగు, మహాత్మా గాంధీ,, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఉద్యాన పంటలు సాగు, విస్తీర్ణం పెంపు, ప్రకృతి వ్యవసాయ విధానాలు వంటి, అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు రైతులు డ్రోన్ టెక్నాలజీ ప్రాధాన్యత పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ రెడ్డి హార్టికల్చర్ అధికారి భరత్ రెడ్డి, జిల్లా రిసోర్స్ కమిటీ సభ్యులు పద్మజ, శాస్త్రవేత్తలు, మానస,, ఖురేషి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల రైతులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించండి : పోతుల సాయినాథ్

**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం దశాబ్దాలుగా అన్ని రంగాలలో వెనుక బడిందని తంబళ్లపల్లె అభివృద్ధికి తమ వంతు సహకారం అందివ్వాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ ను తంబళ్లపల్లి జనసేన ఇంచార్జ్ పోతుల సాయినాథ్ కోరారు. సోమవారం సాయినాథ్ మండల నాయకులు ఎద్దుల నరసింహులుతో కలిసి మంత్రి నాదెండ్లకు తంబళ్లపల్లెలో హంద్రీనీవా సాగునీరు,ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు, పారిశ్రామిక వాడలు, టమోటా, కూరగాయల రైతుల కష్టాలు, ములకలచెరువు టమోటా మార్కెట్‌అభివృద్ధి, బి కొత్తకోట ఆర్టీసీ బస్టాండ్, నిరుద్యోగ యువత కు ఉద్యోగ అవకాశాలు, మహిళలకు స్వయం ఉపాధి, కురబలకోటలో చింతపండు ప్రాసెసింగ్ యూనిట్, గొర్రెల సంత, టమోటా మార్కెట్ అభివృద్ధి, విరివిగా వాటర్ షెడ్లు, ఉపాధి హామీలో అభివృద్ధి పనులు, పర్యాటక ప్రాంతాలైన హార్సిలీ హిల్స్, మల్లయ్య కొండ, పెద్దేరు ప్రాజెక్టు అభివృద్ధి ముఖ్యంగా కడప- బెంగళూరుకు దగ్గర దారికి శివపురం రోడ్డు తంబళ్లపల్లె మీదుగా నిర్మాణం, ములకలచెరువు-తంబళ్లపల్లె, పెద్దమండెం-తంబళ్లపల్లె డబుల్ రోడ్డు, ముదివేడు ప్రాజెక్టు నిర్వాసితులకు నష్టపరిహారం, ఇంకా పలు సమస్యలపై మంత్రి నాదెండ్ల మనోహర్ కు సాయినాథ్ వివరించగా ఆయన సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యను కూటమి ప్రభుత్వం తప్పక పరిష్కరిస్తుందని తంబళ్లపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ పటిష్టతకు కృషిచేసి ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి నాయకులతో కలిసి పనిచేయాలని సూ చిం చారు. ఆయన వెంట ఎద్దుల నరసింహులు, రామాంజనేయులు, తంబళ్లపల్లె నియోజ కవర్గంలోని జనసేన మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా ఇన్చార్జి మంత్రిని కలిసిన సిద్ధవటం టిడిపి నేతలు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి,కడప జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు సబితమ్మను సోమవారం ఉదయం పెనుగొండ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఇటీవల జరిగిన మహానాడు కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా తీసుకొని కార్యక్రమం విజయవంతం అవ్వడానికి కృషి చేసిన మంత్రిలను సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, ఎక్స్ జెడ్పిటిసి చలమయ్య యాదవ్ సర్పంచ్ ప్రతినిధి ప్రతాప్ నాయుడు తదితరులు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి అభినందనలు తెలియజేయడమైనది వారు తెలియజేశారు

## శ్రీ నిత్యపూజ స్వామి హుండీ లెక్కింపు

**సిద్దవటం మేజర్‌న్యూస్ :** మండలంలోని వంతాటిపల్లి గ్రామ పంచాయతీలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానానికి సంబంధించిన హుండీలను సోమవారం లెక్కించగా 1 లక్ష 08 వేల 353 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ. శ్రీధర్ తెలిపారు. స్వామి వారి హుండీలో భక్తులు వేసిన కానుకల ద్వారా మార్చి28నుంచిజూన్02వరకుఈఆదాయంవచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మ దాయశాఖ శ్రీ కొండ గంగమ్మ దేవస్థానము, నంది మండలముకార్యనిర్వహణాధికారిమారుతి ప్రసాద్, ఆలయ కార్య నిర్వహణాధికారి ఎ. శ్రీధర్, సిద్ధవటం పోలీసులు శివ ప్రసాద్ రెడ్డి,, ఆలయ సిబ్బంది చంద్ర, అర్చకులుసుబ్రమణ్యంశర్మ,వంతాటి పల్లి గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## అవినీతి అధికారిని సస్పెండ్ చేయాలి

**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ముద్దుకృష్ణ మండలంలోని ప్రతి పనికి లంఛం లేనిదే పనిచేయడం లేదని అతనిని వెంటనే సస్పెండ్ చేయాలని రైతు నాయకుడు గంగరాజు సుధాకర్ డిమాండ్ చేశారు.సోమవారంఆయన తహశీల్దార్ కార్యాలయం ఎదుట మండలంలోని రైతులతో ప్ల కార్డులు ప్రదర్శిస్తూ ఆందోళనకుదిగాడు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ తంబళ్లపల్లెతహశీల్దార్‌కార్యాలయాన్ని ప్రచారణ చేయాలని, రైతులు,నిరుపేదకక్షిదారులు, విద్యార్థులు నుండి పాస్బుక్కులు,సర్టిఫికెట్లుమంజూరుఇలాఏ సమస్య వచ్చినా లంచం ఇవ్వకపోతే పని చేయడం లేదని ఆగ్రహంవ్యక్తం చేశారు. రికార్డులు అన్ని సక్రమంగా ఉన్నా ఏదోఒకసాకు చెప్పి లంచం డిమాండ్ చేస్తుంటారని వెంటనే అతనిపై చర్యలు తీసుకోవాలని అతనికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు చేపట్టాలనిరాష్ట్రముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు, డిప్యూటీసీఎం పవన్‌కళ్యాణ్, జిల్లాకలెక్టర్,సబ్ కలెక్టర్ లకు ఫిర్యాదులు పంపినట్టుచెప్పారు.ఈఆందోళన కార్యక్రమంలో మండలంలోని రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.




## విలేఖరులు కావలెను

**18 సంవత్సరాలుగా వార్తా ప్రపంచంలో నికార్సైన వార్తలకు వేదికగా నిలిచిన నేటి దినపత్రిక సూర్య పత్రికలో అన్నమయ్య జిల్లాలో ఈ క్రింది మండలాలకు విలేకరులు కావలెను.**

**నిమ్మనపల్లి, పెద్దమండ్యాం, పీటీఎం, ములకలచెరువు, గుర్రంకొండ, వాయల్పాడు, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు క్రైమ్, మరియు రాయచోటి నియోజకవర్గం లో అన్ని మండలాలకు ఆసక్తి ఉన్న విలేకరులు కావలెను.**

**సంప్రదించవలసిన ఫోన్ నెంబర్**

**8897594213, 9515583664**